విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 29, అక్టోబరు 2024 | 8 పేజీలు



పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి :ఎస్పీ

విశాలాంధ్ర–కడప : పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ గారు సోమవారం నగరంలోని ఉమేష్ చంద్ర స్మారక పోలీస్ కళ్యాణ మండపంలో పోలీసు, హోమ్ గార్డ్స్, సిబ్బంది, మరియు వారి కుటుంబ సభ్యులకు ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు ను సందర్శించి పరిశీలించారు. పోలీసు సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో అరుణా చల, శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్ స్పెషలిస్ట్ వైద్యులు డా. శ్రావణ్ కుమార్ రెడ్డి(కార్డి యాలజీ), డా.జయ ప్రకాష్ (పల్మనాలజీ), డా. షైక్ నవీద్ అహ్మద్ (కార్డియాలజీ), డా.కరీముల్లా (యూరా లజీ), డా.సోహైల్ మాలిక్ (నెఫ్రాలజీ), -3లో

ప్రజాసమస్యలను సత్వరం పరిష్కరించాలి

కలెక్టర్ శ్రీధర్ రామకూరి

విశాలాంధ్ర–రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో స్వీకరించిన సమస్యలను అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్తో పాటు జేసి ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్వో కె. మధుసూదన్ రావు, ఎస్ డి సి రామ సుబ్బయ్య ప్రజల నుండి ఫిర్యాదుల ను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వం నిర్దిష్టమైన మార్గదర్శకాలు -3లో

పకడ్బందీగా పశుగణన

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర–రాయచోటి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించా లని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవా రం చిన్నమండెం మండలం బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 21వ అఖిలభారత పశుగణన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పశు గణాంక వివరాలు తెలియజేయడం వల్ల ప్రభుత్వం నుంచి పాడి రైతులకు అందించాల్సిన లబ్ధి సులభతరంగా ఇవ్వవచ్చునన్నారు. కావున అన్నమయ్య జిల్లాలోని పాడి పశువుల రైతులు పశు సంవర్ధక శాఖ అధికారులకు తమకు సంబంధించిన పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల వివరాలు వారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని అక్టోబర్ 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 2025 సంవత్సరం వరకు నిర్వహించడం రుగుతుందన్నారు. జిల్లాలోని పాడి రైతులందరూ తప్పకుండా తమ పశువుల వివరాలు అధికారులకు తెలియజేసి ప్రభుత్వ సబ్సిడీలు, పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పిళ్లై, పశు సంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా దర్బారులో వినతుల వెల్లువ: సోమవారం బోరెడ్డిగారిపల్లెలోని మంత్రి తన -4లో

ఆర్టిపిపి భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వకపోతే

పోరాటం తప్పదు

- సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర
- ఖాళీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని కలెక్టర్కు వినతి

విశాలాంధ్ర–కడప రూరల్ : రాయలసీమ తాప విద్యుత్ కేంద్రం (ఆర్ టి పి పి) నిర్మాణం కోసం వివిధ దశలలో భూములు కోల్పోయిన వారికి ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 98 ప్రకారం 50శాతం ఉద్యోగాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వి గంగా సురేష్ లు కోరారు. సోమవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదితి సింగ్ కలసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఆర్ టి పి పి నిర్మాణం కోసం వివిధ దశలలో రైతులు భూములు కోల్పోయారని భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 98 ప్రకారం 50 శాతం ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ జన్ కో యాజమాన్యం , ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఉద్యోగులు కల్పించ కుండా కాలయాపన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. 2011లో నోటిఫికేషన్ ఇచ్చి తర్వాత ఒక నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు మరోవైపు గత ప్రభుత్వంలో అక్రమంగా చీకటి ఉత్తరవులు జారీ చేసి అడ్డగోలుగా శాశ్వత ఉద్యోగాలు అధికార పార్టీ కార్యకర్తలకు -2లో

జాగ్రత్తలు పాటిస్తూ దీపావళిని

సంతోషంగా జరుపుకోవాలి

కడప రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్

విశాలాంధ్ర–కడప: లైసెన్స్, జి ఎస్ టి లేని వారు బాణసంచా దుకాణం నిర్వహించారాదు, ప్రభుత్వ నియమ నిబంధనలు తూ.చా. తప్పక పాటించాలి, అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు, దుకాణం సీజ్ చేయడం జరుగుతుందని కడప రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్ అన్నారు. సోమవారం స్థానిక కడప రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయ ఆవరణలోని థామస్ మన్రో మీటింగ్ హాల్ నందు దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా దుకాణాల కేటాయింపు కు కడప రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్, కడప మున్సిపల్ కమిషనర్ మనోజ్ రెడ్డి సమక్షంలో సిస్టం -5లో

పురపాలికలో స్క్రాప్ చోరులు !

పనికిరాని కనిపించని పరికరాలు- ఇష్టారీతిగా చేతివాటం- 12ఏళ్లుగా ఇదేతంతు

విశాలాంధ్ర–యర్రగుంట్ల : స్థానిక పురపాలికలో గత 12ఏళ్లుగా పనికిరాని పరికరాలు కనిపించకుండా పోతున్నాయి. పురపాలికలోని కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తూ వీటిని విక్రయిస్తున్నట్లు బలమైన ఆరోపణలు ఉన్నాయి. పాతపైపులు, వీధి దీపాలకు సంబందించిన పరికరాలు, మోటార్ల పనికిరాని విడిభాగాలు వంటి వాటిని కార్యాలయంలో అప్పజెప్పకుండా ఎప్పటికప్పుడు ఇష్టారీతిగా అమ్ముకొని సొమ్ముచేసుకుంటున్నారని సమాచారం. స్థానిక పురపాలిక ఇప్పటి వరకు పాత స్క్రాప్ కింద సామాగ్రిని అమ్మినట్లు గానీ, వేలం ద్వారా విక్రయించినట్లు దాఖలాలు లేవు. నిబంధనల మేరకు ఆయా పనికిరాని పరికరాలను వేలంద్వారా అమ్మి పురపాలిక ఖజానాకు జమచేయాల్సి ఉంది. అయితే కొందరు సంబందిత సిబ్బంది నిబంధనలను ఖాతరుచేయకుండా వాటిని అమ్మి తమ వ్యక్తిగత జల్సాలకు ఖర్చుచేసుకుంటున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న ఎర్రగుంట్ల 2012లో నగర పంచాయతీగా రూపాంతరం చెందింది. అప్పటి నుంచి రూ.లక్షల విలువైన పాత పనికిరాని (స్క్రాప్) సామాగ్రి నల్లబజారుకు తరలిందంటే ఇక్కడి పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యవహారాలకు సంబందించిన అధికారులు పర్యవేక్షణను గాలికి వదిలిన నేపథ్యంలోనే ఈ చేతివాటం తంతు నిర్విగ్నంగా కొనసాగుతున్నట్లు -3లో

వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న ఎన్జీఓ నాయకులు

విశాలాంధ్ర- కడప : వైఎస్సార్ కడప సిటీ ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ కోశాధికారి కె. వెంకట నాగార్జునరావు, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్, గార్కి కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్ర మం, కడప మయూరా గార్డెన్స్ లో నూతన వధూవరులను ఆశీర్వ దించి, శుభాకాంక్షలు తెలియజేసిన కడప జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా కార్య దర్శి డి. రవికుమార్, సహా అధ్యక్షులు టీ. తిమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,బాలపులయ్య ,యన్ రాజశేఖర్, వాసన్,సిటీ కార్యదర్శి సైలేశ్వర్ రెడ్డి, పద్మనాభం, నాయకులు రామసుబ్బారెడ్డి, పి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు భిక్ష ప్రారంభం

విశాలాంధ్ర - ఖాజీపేట: మండల కేంద్ర మైన అయ్యప్ప స్వామి ఆలయం లో అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులకు భిక్ష కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభించినట్లు అయ్యప్ప స్వామి ఆలయ అధ్య క్షులు కృష్ణారెడ్డి తెలిపారు. అన్నదాన కార్యక్రమం ప్రతి సంవత్సరం జరుగుతుందని ఏటా అయ్యప్ప స్వాములకు రోజుకు ఒకరు చొప్పున దాతలు ముందుకు వచ్చి అన్నదానం చేస్తారని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామిపై ఉన్న భక్తితో అన్నదానానికి విరాళాలు ఇస్తుంటారని తెలిపారు. దీక్షబూనిన స్వాములందరూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొనవచ్చన్నారు. సోమవారం నుంచి ప్రారంభమైన అన్నదాన కార్యక్రమంలో ప్రతిరోజు సుమారుగా 200 ల మంది మండలం రోజులపాటు అయ్యప్ప స్వాములు పాల్గొం టారని పేర్కొన్నారు. దాత లు ఎవరైనా అన్నదానం చేయదలచిన వారు ఉంటే స్వయం గా వచ్చి పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ అధ్యక్షులు కృష్ణారెడ్డి, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ మెంబర్లు, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

ఆత్మీయ సదస్సు విజయవంతం చేయండి

విశాలాంధ్ర -రామసముద్రం : మాదిగల ఆత్మీయ సదస్సు విజయ వంతం చేయాలని మం డల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు గంగాధర్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద అన్నమయ్య జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రవీంద్ర, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్య దర్శి దుమ్ము వెంకటేశ్వర్లు విలేక రుల సమావేశం ఏర్పాటు చేశారు. వీరు మాట్లాడుతూ నవంబర్ 4వ తేదీన ఉమ్మడి చిత్తూరు జిల్లా తిరుపతి కేంద్రంగా మాదిగల ఆత్మీయ సమ్మేళన సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ వస్తు న్నట్లు తెలిపారు. మదనపల్లి నియోజక వర్గ రామసముద్రం మండ లం నుండి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తిరుపతి వెళ్లి సభ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రశాంత్, అశోక్, కృష్ణ, ముఖి, మురళీ, ,మని పాల్గొన్నారు.

...పోరాటం తప్పదు

(మొదటి పేజీ తరువాయి) కట్టబెట్టారన్నారు.భూములు, ఇండ్లు కోల్పోయి నిర్వాసితులుగా ఉన్న వారికి ఎటువంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా వారి పొట్ట కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వాలు అన్నీ కూడా భూములు కోల్పోయిన వారి పొట్ట కొట్టాయని కనీసం కూటమి ప్రభుత్వం లో అయినా స్పం దించి భూములు కోల్పోయిన వారికి చట్టబద్ధంగా రావాల్సిన ఉద్యోగ వాటాను వారికి అందించాలని వారు కోరారు. భూములు కోల్పోయిన వారికి గతంలో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాలు చాలి చాలని జీతాలతో కొంతమంది ఉద్యోగాలు కల్పించారని, ఎటువంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక అనేక మంది అవస్థలు పడుతున్నా ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఏపీ జెన్ కో ఆధ్వర్యంలో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలో ఖాళీ ఉద్యోగాలు దండిగా ఉన్న నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నోటిఫికేషన్ ఇవ్వాలన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి భూ నిర్వాసితులకు చట్టబద్ధంగా రావాల్సిన ఉద్యోగాలు వారికి కల్పించాలని కోరారు లేనిపక్షంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

వీర జవాన్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : ఈనెల 18వ తేదీన ఛత్తీస్ గడ్ మావోయిస్టులు ఐఈడీకీ బాంబుకు బలైన వీర జవాన్ రాజేష్ కుటుంబాన్ని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తోట్లపల్లి పంచాయతీ పాపిరెడ్డి పల్లె గ్రామంలోనే వీర జవాన్ నివాసంలో కుటుంబ సభ్యులతో పరామర్శించారు. మావోయిస్టులు అమర్చిన ఐఈ డి బ్లాస్టింగ్ బాంబుల్లో మృతి చెందిన రాజేష్ కు ప్రభుత్వం నుండి రావలసినవి వచ్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూస్తానని ప్రస్తుతం జిల్లా కలెక్టర్ దృష్టికి రాజేష్ సతీమణి స్వాతికి ఉద్యోగం ఇవ్వాలని సాగుభూమి 5 ఎకరాలు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూస్తానన్నారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అతి త్వరలో జిల్లా కలెక్టర్ తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు దృష్టికి తీసు కెళ్లి కుటుంబానికి న్యాయం చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహశీ ల్దార్, దామోదర్ రెడ్డి, పంచా యతీరాజ్ శాఖ, ఈఓపిఆర్డి, రంగయ్య, ఆఫీస్ ఏవో, మల్లి కార్జున తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బా రెడ్డి, తెలుగుదేశం సీనియర్ నాయకులు పుట్టా ప్రభాకర్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు, ముడమాల పోలిరెడ్డి శ్రీ యపురెడ్డి శ్రీనివాసరెడ్డి ఎల్లటూరి సాంబశివారెడ్డి, కానాల మల్లికార్జున రెడ్డి, పూజ శివ యాదవ్ లగసాని గంగరాజు , తోట్లపల్లె తెలుగుదేశం పార్టీ నాయకులు, ఈశ్వర్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, సర్పంచులు, భర్తలు జయన్న, వేమిరెడ్డి ముని రెడ్డి, మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచులు వీర జవాన్, రాజేష్ కుటుంబ సభ్యులు బంధువులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి,సంక్షేమాన్ని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారు: టీడీపీ

విశాలాంధ్ర- మదనపల్లె : అభివృద్ధి,సంక్షేమ పాలన చూసి ఓర్వలేక మాజీ సీఎం జగన్ విమర్శలు చేస్తున్నారని టిడిపి రాజంపేట పార్లమెం ట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ ఆరోపించారు.సోమవారం ఆయన మాట్లాడుతూ తల్లి,చెల్లి కూడ జగన్ మాటలను నేడు నమ్మే పరిస్థితి లేదన్నారు.ఆనాడు జగన్ మోహన్ రెడ్డి తీసుకొన్న నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు శాపం,పాపంగా మారిందని నిప్పులు చెరిగారు. దీపావళి కానుకగా రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచుతున్నాదనే ఆరోపణల్లో ఎంతమాత్రం నిజం లేదని ఖండిం చారు. గతంలో వైకాపా ప్రభుత్వంలో 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారని విమర్శలు గుప్పించారు.అదే టిడిపి పాలనలో ఒక్కసారి కూడ విద్యుత్ చార్జీలు పెంచలేదని గుర్తు చేశారు.కేవలం కమిషన్లకు కక్కుర్తి పడి ఆనాడు వైకాపా ప్రభుత్వం రాబోవు ఏళ్లకు కరెంట్ కొనుగోళ్లకు అగ్రిమెంట్లు చేసుకొన్నారని గుర్తు చేశారు. ఇందుకు మద్యం ద్వారా వచ్చే ఆదాయానికి తీసుకొన్న నిర్ణయాలే నిదర్శనమన్నారు. జగన్ ప్రభుత్వం నిర్ణయాలు రాష్ట్రాన్ని 25 ఏళ్లు వెనక్కి నెట్టేశారన్నారు.రాష్ట్రంలో నేడు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా కొనసాగుతున్నా యిని వివర్శించారు. ఓవైపు రోడ్ల నిర్మాణాలు, మరో వైపు అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర భౌగోళిక స్వరూ పాన్ని మార్చేస్తున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా అమరావతి నిర్మాణ పనులు ప్రారంభ మ య్యాయని కేంద్రం పెద్దఎత్తున నిధులు మంజూ రు చేయడం జరిగిందని, అంతే కాకుండా దేశానికే దిక్సూచిగా అమరా వతి నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర రాజధానిని కేంద్రంలోని రాష్ట్రాలతోపాటు ప్రపంచవ్యాప్తంగా అనుసంధానం చేసేందుకు జరుగుతున్న పనులే నిదర్శనమన్నారు.

టీపీవోగా వెంకటరమణారెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక పట్టణ ప్రణాళికా విభాగం అధికారిగా (టీపీఓ) వెంకటరమణారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈయన విజయవాడ కార్పొరేషన్ నుండి ఇక్కడికి బదిలీపై రావడం గమనార్హం. ఎర్రగుంట్లలో టీపీఓ పోస్టు చాలాకాలంగా ఖాళీగా ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా వెంకటరమణారెడ్డి నియమితులయ్యారు.

ఆయాలకు కనీస వేతనం అమలు చేయాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర- మదనపల్లె: ఎన్నో ఏళ్ల తరబడి మున్సిపల్ పాఠశా లల్లో పారిశుధ్య పను లు చేస్తున్న ఆయాలకు కనీస వేతనాలు అమలు చేయా లని, పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనా లు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో పాఠశాలల ఆయాల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మదనపల్లి మున్సిపల్ పాఠశాలల్లో దాదాపు 30 మంది పార్ట్ టైం, ఫుల్ టైం పేరుతో పనిచేస్తూ ఫుల్ టైం వర్కర్స్ కు 8000/-, పార్ట్ టైం వర్కర్స్ కు 4000/-వేతనాలు ఇస్తున్నారని ,ఇచ్చే అరకొర వేతనాలు కూడా ఆరు నెలలుగా లేక పోవడంతో దాని మీదే ఆధారపడిన ఆయాల కుటుంబాలు ఇబ్బందు లు పడుతున్నారని తెలిపారు. పార్ట్ టైం వర్కర్స్ ను పాఠశా లల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 వరకు ఉండాలని హెచ్ ఎం లు చెపుతున్నారని ఆరోపించారు. ఈనెల 31వ తేదీన ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మదనపల్లి పట్టణంలో జరిగే జెండా ఆవిష్కరణలు, భహిరంగ సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మస్తాన్,సంజీవా, ఆయాలు మాధవి, రెడ్డమ్మ, సుబ్బలక్ష్మి,నారాయణమ్మ, రమాదేవి, తులసి, రామలక్ష్మమ్మ, అలివేలు,ఫరీదా, అమరావతి తదితరులు పాల్గొన్నారు.

మండల వడ్డెర కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర -రామసముద్రం : రామ సముద్రం మండల వడ్డెర సంఘము అధ్యక్షులు రెడ్డెప్ప ఆధ్వర్యంలో వడ్డెర సంఘ కమిటీని ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు తెలిపారు. మండల వడ్డెర కమిటీలో గౌరవ అధ్యక్షులుగా చిన్నవెంకటప్ప, పాలకోట గంగప్ప, పూజారి సుబ్రమణ్యం ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా కోనంగి గంగప్ప, ఉపాధ్యక్షులుగా సి.వెంకటప్ప, అరికెల రెడ్డెప్ప, చిన్న అప్పయ్య, సలహాదారులుగా ఈశ్వరప్ప, రెడ్డెప్ప, వెంకటరమణ, సిపి మునివెంకటప్ప , కోశాధికారిగా శివ, సహాయ కార్యదర్శిగా కొలుకారి శ్రీనివాసులును ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని చెప్పారు వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు పోరాటం తప్పదని అధ్యక్షుడు రెడ్డెప్ప తెలిపారు.

నేడు ఉపాధి హామీ ప్రజా వేదిక

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : 29వ తేదీ ఉదయం 10 గంటలకు ఒంటిమిట్ట ఎంపిడి కార్యాలయావరణంలో ఉపాధి హామీ ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఒంటిమిట్ట ఎంపీడీవో సోమశేఖర్ ఆపరేటర్లు తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

నేడు టిడిపి సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : ఈనెల 29వ తేదీ ఉదయం 10 గంటలకు ఒంటిమిట్ట రామాలయం వెనుకల తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ ఒంటిమిట్ట క్లస్టర్ ఇంచార్జ్ క్లాస్ వన్ కాంట్రాక్టర్ ఎస్వి రమణ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాజంపేట ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం హాజరవుతున్నట్లు తెలిపారు. వెయ్యి మందికి ఉచితంగా టిడిపి సభ్యత్వం నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సీఎం సహాయక నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజకవర్గం పరిధిలోని ప్రజలకు సీఎం సహాయక నిధి కింద 14, లక్షల 67, వేల 605, రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మైదుకూరు నియోజవకవర్గాని కి చెందిన దాదాపు 17 బాధిత కుటుంబాలకు అందజేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, బిపి సుధాకర్ రెడ్డి,ఆకుల కృష్ణయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోట్లూరు గ్రామంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - ఖాజీపేట : శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కోట్లూరు గ్రామం నందు ట్రస్ట్ మెంబర్లు అయిన తొట్టి రామసుబ్బారెడ్డి, కొడతల సుధాకర్ రెడ్డి, పాలకూర వీర రాఘవేందర్ రెడ్డి సహకారంతో రక్తదాన శిబిరం జయప్రదంగా నిర్వహించారు. గ్రామంలోని యువత సహకారంతో ట్రస్ట్ మెంబర్ల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వారికి పలువురు యువకులు రక్తదానం చేసి ఆదర్శంగా నిలబడ్డారు. నలుగురు బాగుండాలి అందులో నేనుండాలి అన్న నినాదంతో ముందుకు సాగుతూ నిత్యం సేవా గుణానికే అంకితం చేసిన శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి కి కోట్లూరు గ్రామ ప్రజలు రెడ్ క్రాస్ వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తమ విలువైన సమయాన్ని కేటాయించి నటువంటి డాక్టర్ యశస్వి రెడ్డి, డాక్టర్ స్వరూప రాణి లకు ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ మెంబర్లు అయినటువంటి తొట్టి రామసుబ్బారెడ్డి, కొడతల సుధాకర్ రెడ్డి, పాలకూరు వీర రాఘవేంద్ర రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో రాజంపేట ప్రథమ స్థానంలో నిలవాలి :సుగవాసి

విశాలాంధ్ర- రాజంపేట: తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదులో రాజంపేట నియోజక వర్గం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని టిడిపి నాయకులు సుగవాసి బాల సుబ్రమణ్యం కార్యకర్తలను ఆదేశించారు. సోమవారం అమ్మవారి శాల వీధిలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఆర్య వైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని అన్నారు. వారి సంక్షేమం కోసం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రూ 5 లక్షల బీమా సౌకర్యం కల్పించారని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని టిడిపి కుటుంబ సభ్యులుగా స్థానం కల్పించుకోవాలని సూచించారు. భీమా మాత్రమే కాక కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ ఎల్ల వేళ్ల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సుధాకర్, లీగల్ సెల్ అధ్యక్షులు టి.లక్ష్మీనారా యణ, గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్.వి రమణ, షామీర్ బాష, నాగినేని నాగేశ్వర్ నాయుడు, శ్రీరాములు, సుబ్బరాయుడు, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి పల్లె సచివాలయంలో ఆధార్ రెండు రోజులు ప్రత్యేకంగా సెంటర్

విశాలాంధ్ర బ్రహ్మంగారిమఠం : మండలంలోని ప్రజల విద్యార్థుల సమస్యలను ఆధార్ రూపంగా ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని అధికారులు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వీరనారాయణరెడ్డి ఆదేశాలతో సోమిరెడ్డి పల్లె సచివాలయం పరిధిలో రెండు రోజులు పాటు ఆధార్ కార్డులు మార్పులపై నిర్ణయించడం జరుగుతుందని అందులో భాగంగానే తల్లిదండ్రుల విద్యార్థుల పేర్లతో తప్పుడు నమోదైన పై సడలింపు జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో సచివాలయంలో ఆధార్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అందులో భాగంగానే సోమిరెడ్డి పల్లె సచివాలయం వన్ లో ప్రత్యేక ఆధార్ క్యాంపును నియమించడం జరిగిందని, మండల ప్రజాపరిషత్ కార్యాలయ, విస్తరణ అధికారి ఈవోపీఆర్డి కుమార రంగయ్య, ఏవో మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శులు ప్రభాకర్ రావు, సిబ్బంది విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల అభివృద్ధికి కృషి

క్రీడలకు అవసరమైన క్రీడాసామాగ్రి ఏర్పాటుకు హామీ
విజేతలకు ఎమ్మెల్యే చైతన్య అభినందనలు

విశాలాంధ్ర-కమలాపురం/ యర్రగుంట్ల : ఇటీవల పాండిచ్చేరి రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ముగిసిన థర్డ్ ఫ్లోర్ కర్లింగ్ నేషనల్ చాంపియన్‌షిప్‌లో విజేతలుగా నిలిచిన కమలాపురం గురుకుల పాఠశాల విద్యార్థినీలను కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి అభినందించారు. పదవతరగతి విద్యార్థిని దీక్షిత మిక్స్‌డు డబుల్స్‌లో కాంస్య పతకాన్ని సాధించగా పోటీలలో పాల్గొన్న పూజిత, చందన ప్రియతో పాటు 9వ తరగతి విద్యార్థి నీలు హారిక, జస్వికాలను ఆయన అభినందించి భవిష్యత్‌లో కూడా క్రీడలలో రాణించడం ద్వారా పాఠశాలకు, ఈ ప్రాంతానికి వన్నె తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చైతన్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు క్రీడలకు అవసరమైన క్రీడాసామాగ్రి ఏర్పాటు కు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తులశమ్మ, పీఈటీ చంద్రకళావతి పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చాలని ఎండిఓకు వినతి

రెండు సంవత్సరాలుగా తాగునీటితో ఇబ్బందులు

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల పరిధిలోని జి రెడ్డివారిపల్లె పంచాయతీలోని గ్రామాలు టెక్కం,టెక్కం హరిజనవాడ,నగరప్పమ్మ దేవాలయం,రెడ్డివారిపల్లి కాస్పా,గ్రామాల ప్రజలకు తాగేందుకు గుక్కెడు మంచి నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి సుధాకర్ రెడ్డికి గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు,గతంలో అనేకసార్లు,ప్రజా ప్రతినిధులకు అధికారులకు చెప్పిన ప్రయోజనం లేదని, రెండు సంవత్సరాలుగా తాగునీటి కోసం గ్రామాలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఆవేదన వ్యక్తం చేశారు, అధికారులకు ప్రజాప్రతి నిధులకు ఫిర్యాదు చేసిన ఒకటి రెండు రోజులు మాత్రం ట్యాంకర్ల ద్వారా నీటిని సర్ఫ్ చేస్తారని మళ్లీ యధావిధిగా మాకు కష్టాలు తప్పట్లేదు అని అంటున్నారు, రైతుల బోర్ల దగ్గరికి వెళ్లి తాగేందుకు మంచినీరు తెచ్చుకుంటూ కాలం గడుపుతున్నామని అన్నారు, రైతులు బోర్ల దగ్గర నీరు ఇవ్వకుండా ఆపేసిన,విద్యుత్ లేకుంటే ఆరోజు తీవ్ర ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్నట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నారు. ఎంపీడీవో సుధాకర్ రెడ్డిని వివరణ కోరగా జి రెడ్డివారిపల్లెటటట పంచాయతీ లోని గ్రామాలలో తాగు నీటి సమస్య ఉందని రైతులతో మాట్లాడి బోర్లు దగ్గర నుండి ప్రజలకు తాగునీటి వసంతల ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తొందర్లో బోరు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు.

..స్క్రాప్ చోరులు!

(మొదటి పేజీ తరువాయి) విమర్శలు ఉన్నాయి. బాధ్యతాయుతంగా వ్యవహరించా ల్సిన సిబ్బంది ప్రజా ధనాన్ని ఇలా జల్సాలకు వినియోగించడం ఏ మేరకు సబబో ఉన్నతాధికారులు ఆలోచించాల్సి ఉంది. ఈ విషయంపై మున్సిపల్ కమీషనర్ శేషఫాణి స్పందిస్తూ ఇప్పటి వరకు పనికిరాని స్క్రాప్‌ను పురపాలిక పక్షాన అమ్మిన దాఖలాలు లేవన్నారు. తాను ఇటీవలే ఇక్కడికి వచ్చిన నేపథ్యంలో ఇకపై దృష్టి సారిస్తానని స్పష్టత నిచ్చారు. ఇదిలా ఉండగా ఈ వ్యవహారంపై పలువురు పౌరులు ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రభుత్వానికి ఫిర్యాదు చేయనున్నట్లు సమాచారం. అలాగే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, సంబందిత శాఖ ముఖ్య కార్యదర్శి దృష్టికి కూడా తీసుకుపోనున్నట్లు తెలిసింది.

..దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి) డా.మమతేశ్వరి జంగా(గైనకాలజి), డా.క్రాంతి కుమార్ (న్యూరో సర్జన్), రిమ్స్ వైద్యులు డా.కృష్ణ చైతన్య (ఆర్థో) డా.భాగ్యలక్ష్మి (డెంటిస్ట్), డా. శివా నాయక్ (ఫిజియో థెరపిస్ట్) వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం పోలీస్ సంస్మరణ వారోత్సవాలు అక్టోబర్ 21 నుండి నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని, ఇందులో భాగంగా ఉచిత మెగా మెడికల్ క్యాంపును పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల కొరకు ఏర్పాటుచేయటం జరిగిందని తెలియజేశారు. పోలీసు విధులు చాలా కష్టంతో కూడుకున్నవని, వారి డ్యూటీ సమయాలు కూడా చాలా భిన్నంగా ఉంటాయని, ఆహారం కూడా సమయానికి తీసుకోలేని పరిస్థితులు ఉంటాయని, విధి నిర్వహణలో వారి ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని పేర్కొన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు చేయించి, ఆరోగ్యపరమైన సమస్యలను ముందస్తుగా గుర్తించి తగిన చికిత్స తీసుకుని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించాలని జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు పేర్కొన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, ఒత్తిడిని అధిగమించ డానికి యోగ, ధ్యానం చేయాలని సూచించారు.

..సత్వరం పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి) ఇచ్చింది. అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని... ములకల చెరువు మండలం, గుడి పల్లి గ్రామం కోటి పల్లికు చెందిన కే.రమణ తాను పుట్టుక తోనే పూర్తి వికలాంగుడనని, లేవలేని పరిస్థితిలో ఉన్నానని తనకు ప్రభుత్వం మంజూరు చేసే రూ. 15వేల పింఛను మంజూరు చేయాలని జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు. పీలేరు మండలానికి చెందిన ఐ.స్వాతి వికలాంగత్వంతో ఇబ్బంది పడుతున్న తనకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కి అర్జీ సమర్పించారు. పీలేరుకు చెందిన సిద్దమ్మ ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇంటికి గోడలు పూర్తి చేసుకున్నానని బిల్లు మంజూరు కాలేదని త్వరితగతిన బిల్లు మంజూరు చేసి ఆదుకోవాలని జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు.

మిట్స్‌లో ఘనంగా ఐఈఈఈ డే వేడుకులు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపం లో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె కళాశాల నందు ఐఈఈఈ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్సు అండ్ కంప్యూటర్ విషన్ అను అంశం పై అవగాహన సదస్సు ను ఏర్పాటుచేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి. శ్రీనివాసులు రెడ్డి, సైంటిస్ట్ – డి, భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ(0 బెంగళూరు పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ క్లిష్టమైన సాంకేతికతను విశదీకరించారు, ఆధునిక సైనిక కార్యకలాపాలు, గతంలో సంప్రదాయ విధానాలపై ఆధారపడి ఉండేవి అని, అయితే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తదుపరి తరం బాంబుల కార్యాచరణను మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది అని అన్నారు. ఏఐ లక్ష్య ఖచ్చితత్వాన్ని మెరుగుపరుస్తుంది మరియు నిజ-సమయ డేటాకు అనుగుణంగా ఉంటుంది అని ఆయన అన్నారు. సైనిక కార్యకలాపాలను మరింత ఖచ్చితమైన మరియు ప్రభావవంతంగా ఈ టెక్నాలజీ చేస్తుంది అని అన్నారు. ఏఐ నిర్దిష్ట లక్ష్యాలను గుర్తించి, నిజ-సమయంలో విమాన నమూనాలను సర్దుబాటు చేస్తుంది అని అన్నారు. ఫలితంగా మరింత విజయవంతమైన కార్యాచరణ ఫలితాలు మరియు తక్కువ అనుషంగిక హాని ఉంటుందని ఆయన అన్నారు. ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ మరియు కంప్యూటర్ విజన్ త్వరితంగా బహుళ పరిశ్రమలను మార్చాయి అని, యంత్రాలు దృశ్య ప్రపంచాన్ని ఎలా గ్రహిస్తాయి, అర్థం చేసుకుంటాయి మరియు సంకర్షణ చెందుతాయి అనే విషయంలో సంచలనాత్మక పురోగతికి దారితీశాయి అని అన్నారు. ఈ సాంకేతికతలు అభివృద్ధి చెందుతున్నప్పుడు, ఆరోగ్య సంరక్షణ, ఆటోమోటివ్, రిటైల్ మరియు భద్రత వంటి రంగాలలో నూతన ఆవిష్కరణల కోసం కొత్త అవకాశాలను పరిశోధకులు పరిచయం చేస్తూనే ఉన్నారు. తెలివైన యంత్రాల సామర్థ్యాలు మరియు భవిష్యత్తును పునర్నిర్వచించే ఏఐ మరియు కంప్యూటర్ విజన్‌లో అనేక మార్పులు చేకూరాయని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు కంప్యూటర్ దృష్టిలో పురోగతులు అనేక రకాల పరిశ్రమలను భవిష్యత్తులోకి ముందుకు తీసుకువెళుతున్నాయి అని విద్యార్థులు వీటి పై దృష్టిలో ఉంచు కోవాలని ఆయన అన్నారు. కార్యకమం లో వైస్ ప్రిన్సిపాల్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ రాజశేఖరన్, ఐఈఈఈ కో ఆర్డినేటర్ డాక్టర్ సి. కుమార్ పాల్గొన్నారు.

కుడి కాలువలో పూడికలు తొలగింపు

విశాలాంధ్ర-సుండుపల్లె : పించ కుడి కాలవలో సోమ వారం చెత్తాచెదారం పూడికలు తొలగించినట్లు పించా ప్రాజెక్టు ఏఈఈ నాగేంద్ర నాయక్ తెలిపారు. ప్రాజెక్టు దిగువ భాగం నుండి కాలువ చివరి వరకు పేరుకు పోయిన పూడికలను తీయించి రైతులకు సులువుగా నీరు అందేలా ఏర్పాట్లు చేశామన్నారు. రైతులు నీటిని పొదు పుగా వినియోగించుకోవాలన్నారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కొంత భాగమే నీళ్ళు ఉన్నాయని, ఉన్నంత వరకు రైతులందరికీ నీటిని అందించాలన్న ఉద్దేశంతో పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈఈ వెంకట్రామయ్య, డిఈఈ చంగల్రాయుడు పింఛ ప్రాజెక్టును, కుడి కాలవను పరిశీలించినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా సాగునీటిని అందించేలా ఏర్పాటులు చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమ బాణాసంచాపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని స్థానిక మోడంపల్లె బైపాస్ రోడ్డు యందు ఏర్పాటుచేసిన టపాసుల 47 అంగళ్లు పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి యువజన సంఘాల నాయకులు ఓబులేసు కత్తి, జయరాజ్, రమేష్‌లు తహసీల్దార్ గంగయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస త్రాగునీరు గాని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోలేదని, అక్కడ జన సంచారం ఎక్కువ అందులో టీ బంకులు పేస్ జూనియర్ కాలేజ్ చైతన్య స్కూలు ఉన్నాయి. ఆ ప్రాంతంలో ఎక్కువ బాణసంచా మందు గుండ సామాగ్రి దింపి షాపుల యాజమాన్యాలు నిల్వ ఉంచుకోవడం జరుగుతోంది అన్నారు. ఎటువంటి ధరల పట్టికలను ఏర్పాటు చేయకుండా అందరూ సిండికేట్ గా తయారయ్యి అధిక ధరలకు ప్రజలకు విక్రయించే అవకాశాలు ఉన్నాయని ఎటువంటి షాపుల వద్ద ధరల పట్టికలను ఏర్పాటు చేయలేదు అన్నారు. ప్రజలకు త్రాగుటకు నీరు సౌకర్యం కూడా కల్పించడంలో షాపులు యాజమాన్యాలు పూర్తిగా విఫలం చెందారు. అధికారు లకు మేము ఫిర్యాదు చేయంగా అధికారులు సాయం త్రము మీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తామని చెప్పి చేతులు దులుపుకోవడం జరిగింది అన్నారు. దీపావళి సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణానికి ఎటువంటి సేల్స్ టాక్స్ వారి బిల్లులు లేకుండా జీఎస్టీ లేకుండా దొంగ మందు గుండ సామాగ్రిని దింపి విక్రయించడం జరుగుతోంది అని తక్షణమే అటువంటి గోడౌన్లను, అంగళ్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని విద్యార్థి యువజన సంఘాలుగా జిల్లా కలెక్టర్‌ని ప్రొద్దుటూరు రెవెన్యూ అధికారులను కోరడం జరిగింది. కార్యక్రమంలో బయన్న పాల్గొన్నారు.

...పశుగణన

(మొదటి పేజీ తరువాయి) నివాసం నందు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వినతిపత్రా లు సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. దీంతో ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోక బాధితులు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏ ఒక్కరు కూడా సమస్యలతో బాధపడ కూడదనే ఉద్దేశంతో ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యత నిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలను మంత్రి ఆప్యాయంగా పలుకరిస్తూ వారి నుంచి అర్జీలు స్వీకరించి ప్రతి సమస్య పరిష్కరిస్తామని వారికి భరోసానిచ్చారు.

స్ఫూర్తి ప్రధాతలు...రక్త దాతలు: ఎస్పీ

విశాలాంధ్ర-కడప : జిల్లా పోలీసు సిబ్బంది ప్రజాపరిరక్షణ బాధ్యతతోపాటు రక్తదానం చేసి స్ఫూర్తి ప్రధాతలుగా నిలిచారని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ పేర్కొన్నారు. అక్టోబర్ 21న అమర వీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకుని ప్రతి రోజు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా సోమవారం నగరంలోని ఉమేష్ చంద్ర స్మారక కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ సందర్శించారు. జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ రక్తదానం చేసిన సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి. గారు మాట్లాడుతూ పోలీసు అమరవీరుల సంస్మరణ దినం పురస్కరించుకొని రిమ్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది త్యాగ గుణం, దృఢ సంకల్పంతో రక్తదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల రక్షణ కోసం అహర్నిశలు నిరంతరం విధులు నిర్వహిస్తు నిస్వార్థంగా రక్త దానం చేయడానికి ముందుకు వచ్చారని అన్నారు. రక్త దానం విషయం లో అపోహలు పడవద్దని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వలన ఇతరులకు ప్రాణ దాతలు అవుతారని ఎస్పీ గారు పేర్కొన్నారు.

వైద్యులను సన్మానించిన జిల్లా ఎస్.పి : ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసి వైద్య సేవలు అందించిన వైద్యులకు జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలి పారు. వైద్యులను శాలువా కప్పి సన్మా నించి జ్ఞాపికలను అందచేశారు. పై కార్యక్రమాల్లో అదనపు ఎస్.పి (ఎ.ఆర్)బి. రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్పీ మురళీధర్, పోలీస్ సంక్షేమ వైద్యశాల యూనిట్ వైద్యురాలు డా. మేరీ సుజాత, డి.పి.ఓ ఎ.ఓ జ్యోతి, ఆర్.ఐ లు టైటస్, ఆనంద్, వీరేష్, ఎస్.బి ఇన్స్పెక్టర్ లు యు.వెంకటకుమార్, బి.హేమకుమార్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ డి.భాస్కర్ రెడ్డి, వన్ టౌన్ సి.ఐ రామకృష్ణ, చిన్న చౌకు సి.ఐ తేజోమూర్తి, రిమ్స్ బ్లడ్ బ్యాంక్ వైద్యులు డా. రాజేంద్ర ప్రసాద్, డా.సంధ్య, ఆర్.ఎస్.ఐ లు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, స్టేట్ కో-ఆప్షన్ మెంబర్ మాధవీలత, పోలీస్ వెల్ఫేర్ ఆస్పత్రి సిబ్బంది ప్రసాద్, రమణారెడ్డి, పోలీసులు, వారి కుటుంబ సభ్యులు, డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక రీచ్ ఇస్తే రైతులకు ఇబ్బంది

- గ్రామసభలో ప్రజల తిరుగుబాటు

విశాలాంధ్ర-రాయచోటి: వీరబల్లి మండలం మట్లి సమీపంలోని మాండవ్య నదిలో ప్రభుత్వం ఇసుక రీచ్ ఇస్తే నదీ పరివాహక ప్రాంత రైతులకు తీవ్ర నీటి ఎద్దడితో బోర్లు బావుల్లో నీటిమట్టం తగ్గిపోయి పంట పొలాలు పెట్టడానికి అవకాశం ఉండదని మట్లి గ్రామ ప్రజలు, నది పరివాహక ప్రాంత ప్రజలు గ్రామ సభలో అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. సోమవారం మట్లి సమీపంలోని రామాలయం వద్ద సర్పంచ్ సోమారపు నాగార్జున ఆచారి అధ్యక్షతన తాసిల్దార్ శ్రావణి, ఎంపీడీవో నూర్జహాన్‌లు గ్రామసభ నిర్వహించారు. ప్రజలకు పలు రకాలుగా అధికారులు ఇసుక రీచ్ వల్ల అనుకున్నంత ఇబ్బంది ఉండదని నచ్చజెప్పడానికి ప్రయత్నించగా ప్రజలు ప్రతిఘటించారు. ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడ ఇసుక రీచ్ ఏర్పాటు చేయవద్దని పదేపదే అధికారులను వేడుకున్నారు. ప్రస్తుతం అరకొర వర్షాలు పడిన తాము పొలాలు పెట్టుకుని జీవనం వెళ్లదీస్తున్నామని ఇలాంటి సమయంలో ప్రభుత్వం ఇసుక రీచ్ పర్మిషన్ ఇస్తే ఇక్కడ భూగర్భ జలాలు అడుగంటి పోయి బోర్లు బావులు ఎండిపోయి మేము పంటలు లేక ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ప్రజలు అధికారుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఒకసారి ప్రభుత్వం పర్మిషన్ ఇస్తే ఇక్కడి ప్రజలంతా ఐకమత్యముతో రద్దు చేయించడం జరిగిందన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఈ విషయం పై సుదీర్ఘంగా ఆలోచన చేయాలని సర్పంచ్ నాగార్జున ఆచారి ప్రజలు కోరుతున్నారు.

ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే పరిష్కరించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి ఫిర్యాదు పరిష్కరించాలని కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి అధికారులను ఆదేశించారు . సోమవారం నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అనేక సమస్యలను పరిశీలిస్తూ, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాధిపతులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పబ్లిక్ హెల్త్ విభాగం: నగరంలో ఉన్న కమర్షియల్ షాపుల ట్రేడ్ లైసెన్స్ వివరాలు సకాలంలో అందించాలని, అలాగే ఇంటింటి చెత్త సేకరణ 100% పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ కు ఆదేశాలు ఇచ్చారు. నగరంలో చెత్త పాయింట్ల వద్ద శుభ్రతను నిరంతరం కాపాడుతూ, శుభ్రత అనంతరం బ్లీచింగ్ నిర్వహించాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ విభాగం: ప్లానింగ్ విభాగంలో జాప్యం లేకుండా, కార్యాలయంలో వచ్చిన దరఖాస్తులపై ఫీల్డ్ ఎంక్వైరీ పూర్తిచేసి, అప్రూవల్స్ సత్వర మే ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ అధికారులను సూచించారు. ఎంక్రోచ్మెంట్లు తొలగించి, ఫుట్ పాతులపై ఉన్న వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయ స్థలాలను కేటాయించి చేందుకు తగిన చర్యలు తీసు కోవాల్సిం దిగా ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి మొత్తం 32 అర్జీలు అందగా, వాటిలో ఇంజనీరింగ్ విభాగం 14, టౌన్ ప్లానింగ్ విభాగం 8, రెవెన్యూ విభాగం 5, హెల్త్ విభాగం 4, మరియు యూపీఏ విభాగం 1 అర్జీని కమిషనర్ స్వయంగా పరిశీలించారు. ప్రతి విభాగాధిపతి తమకు చెందిన అర్జీలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసు కోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిష నర్ కే. రాకేష్ చంద్రం, డిప్యూటీ కమిషనర్ రాంబాబు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణస్వామి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మునిరత్నం సహా వివిధ విభాగ అధికారులు పాల్గొన్నారు.

4న వైవీయూలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలకు ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పీజీ కళాశాల లో కామర్స్, కాంపిటేషనల్ డేటా సైన్సెస్ సబ్జెక్టులలో గెస్ట్ ఫ్యాకల్టీ కోసం నవంబర్ 4వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిం చనున్నట్లు విశ్వవిద్యాలయ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. కామర్స్ సబ్జెక్టు గెస్ట్ ఫ్యాకల్టీకి ఎంకాం అర్హతతో పాటు పీహెచ్డీ/ నెట్/ సెట్ అర్హత కలిగి ఉండాలన్నారు. కాంపిట్యూషనల్ డేటా సైన్సెస్ సబ్జెక్టుకను ఎమ్మెస్సీ (మ్యాథ్స్), ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, ఎమ్మెస్సీ డేటాసైన్స్ లలో ఏదో ఒక అర్హత తో పాటు పీహెచ్డీ/ నెట్/ సెట్ అర్హతలు కలిగి ఉండాలన్నారు. అర్హత గల అభ్యర్థులు ఒరిజనల్ అర్హత పత్రాలతో నవంబర్ 4వ తేదీ ఉదయం 10 గంటలకు విశ్వవిద్యాలయ క్యాంపస్ లోని ప్రిన్సిపల్ ఛాంబర్ లో హాజరుకావాలని కోరారు. ప్రతిభా ప్రాతిపదికన ఎంపిక ఉంటుందన్నారు.

దాడిపై కేసు నమోదు

విశాలాంధ్ర -సుండుపల్లె: మండల కేంద్రం లోని జనార్ధన్ రెడ్డి నగర్ కు చెందిన ఓ మహిళపై అదే ప్రాంతానికి చెందిన హరినాథ అనే యువకుడు దాడి చేయడం తో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం అర్ధ రాత్రి మద్యం మత్తులో అసభ్యకర పద జాలంతో దూషిస్తూ దాడికి పాల్పడ్డాడని ఓ మహిళ సోమవారం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలియజేశారు.

న్యాయవాదుల సంఘం సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: న్యాయవాదుల సంఘం సమావేశం సోమవారం స్థానిక శాసనసభ్యులు వరద రాజుల రెడ్డి పాల్గొన్నారు. పెండింగ్ లో ఉన్న కోర్టు భవన నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని, దానికి కావాల్సిన 6 కోట్ల పైచిలుకు నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చెపిస్తా అని హామీ ఇచ్చారు. అలాగే ప్రొద్దుటూరు కు మంజూరు అయిన అడిషనల్ సబ్ కోర్టు ను ప్రారంభించడానికి మరియు %ణ=% కోర్టు ను జిల్లాలో ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా అని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు సుదర్శన రెడ్డి, కార్యదర్శి గుర్రప్ప ఖాసిం, సీనియర్ న్యాయవాదులు సుధాకర్ రెడ్డి, గొర్రె శ్రీనివాసులు, దాదాపీర్, కొండ రెడ్డి మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న మేడా విజయశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగుదేశం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తున్నదని రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు. రాజంపేట బైపాస్ లోని తెలుగుదేశం కార్యాలయం మేడా బాబు భవన్లో నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహించిన తెలుగుదేశం సభ్యత నమోదు కార్యక్రమంలో మొదట తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వాన్ని తీసుకోవడంతో నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరు సభ్యత్వాలు చేసుకున్నారు ఈ సందర్భంగా తెదేపా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం నిర్వహిస్తున్న సభ్యత్వ కార్యక్రమానికి అశేష ఆదరణ లభించిందన్నారు. నియోజకవర్గంలోని 6 మండలాల నాయకులు కార్యకర్తలు మేడా అభిమానులకు ఈ సభ్యత్వ కార్యక్రమాన్ని మనమందరం కలిసి రాష్ట్రంలోని అత్యధిక సభ్యత్వాలు చేయించి రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వాలు చేయించిన నియోజకవర్గంగా రాజంపేటను మొదటి స్థానంలో నిలబెట్టాలన్నారు తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలకు ఎటువంటి సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తానన్నారు. ప్రతి ఒక్కరూ ఈరోఫెరల్ నెంబర్ 05958182 తో వారి యొక్క సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య గారి పల్లి సర్పంచ్ మేడా రాజశేఖర్ రెడ్డి, నందలూరు మండలం మాజీ ఎంపీపీ లక్ష్మీనరసయ్య, నాగిరెడ్డిపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ, టంగుటూరు ఎంపీటీసీ పెం చలయ్య, మదన్ మోహనాపురం సర్పంచ్ యానాది, ఆడపూరు సర్పంచ్ భాస్కర్ రెడ్డి, టంగుటూరు సర్పంచ్ మైనుద్దీన్, పార్లమెంట్ మహిళా ఉపాధ్యక్షురాలు దాసరి రాజువాణి, రాజంపేట తెలుగు యువత పట్టణ అధ్యక్షులు రాము యాదవ్, తెదేపా సీనియర్ నాయకులు చింతగింజల సుబ్రహ్మణ్యం, మండెం నాగరాజు, దత్తాత్రేయ,నందలూరు తెదేపా నాయకులు షేక్ మౌలా తుమ్మాది శివకుమార్,పఠాన్ మెహర్ ఖాన్, పంబల శివ నరసింహులు, పాటూరు తెదేపా నాయకులు శ్రీను, శంకర, రాజు,ఎల్లమ్మరాజు పల్లి శ్రీనివాసులు రెడ్డి, ఆడపూరు స్కూల్ చైర్మన్ మురళి,సాతపల్లి వెంకటేష్, గుగ్గిళ్ళ సుబ్బరాయుడు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు చుక్కా కొండయ్య, తెదేపా పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

...సంతోషంగా జరుపుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) ద్వారా లక్కి డిప్ ఎంపిక కార్యక్రమం ను ప్రారంభించి సిస్టం ద్వారా ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కడప రెవెన్యూ డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్ మాట్లాడుతూ కడప రెవెన్యూ డివిజనల్ అధికారి ఇచ్చిన లైసెన్స్ మాత్రమే ఉండాలని, లైసెన్స్, జీఎస్టీ లేని వారు బాణసంచా దుకాణం నిర్వహించా రాదని, ప్రభుత్వ నియమ నిబంధనలు తూ.చా. తప్పక పాటించాలని అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు, దుకాణం సీజ్ సి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ ఒక్కరూ ఒక్క బాణసంచా దుకాణం నిర్వహించ కూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘించే షాపులను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టాళ్లలోనే టపాసులు కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడ పడితే అక్కడ బహిరంగంగా బాణసంచా దుకాణాలు నిర్వహిస్తే.. విక్రయదారులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. బాణసంచా విక్రయ కేంద్రాల నిర్వాహకులు ఈ క్రింది నిబంధనలను తప్పక పాటిం చాలని సూచించారు. షాపుల ముందు ఇసుక, నీటి బకెట్లు వంటి ఫైర్ అండ్ సేఫ్టీ నిబంధనలను పాటించేల చర్యలు తీసుకోవాలి. బాణసంచా విక్రయ శాలల మధ్య నిబంధనలకు లోబడి డిస్టెన్స్ పాటించేలా చర్యలు తీసుకోవాలి. స్టాళ్ల ముందు అన్నిరకాల బాణసంచాకు సంబంధించి ధరల పట్టికలను బహిరంగంగా ప్రదర్శించాలి. స్టాళ్ల వద్ద, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. ఈ కార్యక్రమంలో బాణసంచా దుకాననిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయండి-ప్రాణ దాతలు కండి

- పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులకు ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన, రక్త దానం, ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర నాయుడు ప్రారంభించారు. అన్నమయ్య జిల్లాలో ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకూ నిర్వహిస్తున్న పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సోమవారం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో రక్తదానం, ఉచిత వైద్య శిబిరాలను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు రక్షణకు, శాంతియుత వాతావరణానికి ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలకు గుర్తుగా, ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకూ పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను నిర్వహిస్తున్నా మని, 120 మంది జిల్లా పోలీసులు రక్తదానం చేయడం శుభ సూచకమన్నారు. రక్తదానం చేయడం వలన ప్రాణ దానం చేసినట్లేనని, రోడ్డు ప్రమా దాలు జరిగినప్పుడు, గర్భి ణీలకు ప్రసవ సమ యంలో, ఇతర అనారోగ్య పరిస్థితు ల్లో ప్రాణా పాయ స్థితిలో ఉన్న వ్యక్తులను, రక్తహీనత కారణంగా ఇబ్బం దులకు గురవుతున్న ప్రజల అవస రాలను దృష్టిలో ఉంచుకుని, వారికి రక్తాన్ని అందించా లనే లక్ష్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించామన్నారు. డాక్టర్ల బృందానికి ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి డిఎస్పీ, యంఆర్ కృష్ణమోహన్, ఏఆర్ డీఎస్పీ బి.చిన్నికృష్ణ, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి. డాక్టర్ డేవిడ్ సుకుమార్, ప్రభుత్వ వైద్యులు, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఐ, పోలీసు సిబ్బంది, పోలీసు కుటుంబాలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దోమల ఉత్పత్తి కేంద్రంగా బుగ్గవంక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం నడిబొడ్డున ఉన్న బుగ్గవంక దోమల ఉత్పత్తి కేంద్రంగా మారి,పరివాహక ప్రాంతాల్లో పగటి పూట దోమలు విజృభిస్తు ప్రజలకు చుక్కలు చూపెడుతున్నాయని కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బుగ్గవంక లోకి మురుగు కాలువల మురుగునీరు చేరి,కంప చెట్లు,పిచ్చిమొక్కలతో చూడడానికి ఎంతో అసహ్యంగా మారిందన్నారు. దానికి తోడు జంతువులు, చికెన్ వ్యర్థాలను వేస్తుండటంతో ఒకటే దుర్వాసన ,అటుగావెళ్ళాలంటేనే భయంగా ఉందన్నారు. దాని పరివసానం నగరంలో సీజనల్ వ్యాధులు వ్యాపించి ప్రజలు డెంగ్యూ, మలేరియా, టైఫాడ్,వైరల్ జ్వరాలతో ఆస్పత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రతి రోజు ప్రతి డివిజన్ లో ఫాగింగ్ చేసేవారు. బుగ్గవంక, కుంటల్లో, పెద్ద మురుగు కాలువల్లో ఆయిల్ బాంబ్స్, గంబుషియా చేపలు వేసే వారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ అధికా రులు వీటిని పూర్తిగా విస్మరించా రన్నారు.ప్రజలను సీజనల్ వ్యాధుల గురించి నగరపాలక ఆరోగ్యాధికారి అప్రమత్తం చర్యలు చెప్పట్టేవారు. ప్రస్తుతం పూర్తిగా పట్టించుకోకుండా వున్నారు. ఇప్పటికైనా నగరపాలక కమీషనర్,ఆరోగ్య శాఖాధికారి దృష్టి సారించి సంబంధిత అధికారులను ఆదేశించి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియ జేశారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ సహకారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: మహిళలు అన్ని రంగాల్లో సొంతంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని జనసేనపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పేర్కొన్నారు. వెలుగు సిబ్బంది ఆహ్వానం మేరకు సోమవారం వెలుగు కార్యాలయంలో జరిగిన మండల సమాఖ్య సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మహిళా అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మహిళలకు 3 ఉచితంగా గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వం దీపావళి పండుగ కానుకగా ప్రకటించిందన్నారు. కోడూరు మండలంలో వెలుగు సిబ్బంది 17,000 స్వయం సహాయక మహిళా సంఘా లను ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు.మహిళలు సీజన్ల వారీగా ఊరగాయ పచ్చళ్లు తయారు చేసి విక్రయించడానికి ప్రభుత్వం మార్కెట్ సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తామన్నారు.ఏరియా కో ఆర్డినేటర్ మల్లిఖార్జునరాజు మాట్లాడుతూ పొదుపు సఘాలలోని సభ్యులకు ప్రభుత్వం వివిధ రకాల రుణ సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపిఎం పందేటి వసుంధర మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు ఇచ్చే రుణాలు 5 లక్షల రూపాయల వరకు పెంచిందన్నారు.బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి నమ్మకాలను పెంచుకోవాలన్నారు. మండల సమాఖ్య ఏర్పడి 2 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సోమవారం నూతన మండల సమాఖ్యను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అధ్యక్షురాలుగా ఎన్ శ్రీదేవి, కార్యదర్శి శిరిష, కోశాధికారిగా విజయలక్ష్మి లను అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నా రు.ఈ సమావేశంలో టిడిపి మండల ఇంఛార్జి కొమ్మా శివ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తెనేపల్లి చిన్న,ఎంఎస్ తుపాకుల సుబ్బరాయుడు, రామాంజనేయరెడ్డి,హరి, వంకాయల మహేష్, బజారు నారాయణ, దాము, మహిళా సమాఖ్య లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీలకు భూమి అమ్మారు మళ్లీ లాక్కున్నారని కలెక్టర్ కు ఫిర్యాదు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కె.విపల్లి మండలం తిమ్మాపురం పంచాయతీలో 2006 సంవత్సరంలో రవీంద్రనాథ్‌రెడ్డి 43 ఎకరాల భూమిని ఎస్సీ కార్పొరేషన్‌కు అమ్మి అదే భూమిని లబ్ధిదారులను మోసగించి భూమిని లాక్కున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టిఎల్ వెంకటేష్, జిల్లా రైతు సంఘం కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి ఆధ్వర్యంలో బాధితులు వెంకట రమణ, చిన్న రామసుబ్బమ్మ, ఈశ్వరమ్మ, రెడ్డమ్మ, వెంకటరమణారెడ్డి, శంకర తదితరులు పాల్గొని సోమవారం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరికి ఫిర్యాదు చేశారు. 26 సంవత్సరంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 43 ఎకరాలు కొనుగోలు చేసి దళితులకు ఇవ్వడం జరిగింది. అదే భూమిని తిరిగి రవీంద్ర నాథ్ రెడ్డి పలువురు దళితులను మోసగించి కొంత భూమిని తిరిగి ఆక్రమించుకున్నారని దళితులు కలెక్టర్‌కు వివరించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఎస్సీ కార్పొరేషన్ ఈవోకు విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

కమిషనర్ శేష పాణి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : పుర ప్రజలు 2024 -2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి ,నీటి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి తమ తోడ్పాటు నందించాలని మున్సిపల్ కమిషనర్ శేష పాణి కోరారు. గడువు ముగుస్తు నందున ఈనెల ఆఖరులోపు ఇంటి ,నీటి పన్నుతో పాటు పాత బకాయిలను సమీపంలోని సచివాలయాల్లో, మున్సిపల్ కార్యాలయం లోని కౌంటర్లో ,ఆన్లైన్ ద్వారా నైనా చెల్లించాలని ఆయన సూచించారు. లేనిపక్షంలో నీటి కుళాయి కనెక్షన్ తొలగించడంతోపాటు ఏపీ మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

నేడు పులివెందులకు జగన్ రాక

విశాలాంధ్ర - పులివెందుల: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మంగళవారం పులివెందులకు విచ్చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. మంగళవారం ఉదయం 10.30 ప్రాంతంలో వేంపల్లి మండలం ఇడుపులపాయ చేరుకుంటారు. అనంతరం ఆయన పులివెందుల చేరుకుని అక్కడే మూడు రోజులు పాటు ప్రజలకు అందుబాటులో ఉంటారని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు.

యాచకున్ని చేరదీసి

మానవత్వాన్ని చాటిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు పట్టణంలో ఓ మతి స్థిమితం లేని యాచకుడు చెప్పుకోలేని దీన స్థితిలో పడి ఉండడం, అలాంటి పరిస్థితులలో ఎవరు కూడ దగ్గరకు వెళ్ళడానికి సంకోచి స్తారు. సోషల్ మీడియాలో ఆ యాచకున్ని పరిస్థితిని చూసిన వైసీపీ పార్టీకి చెందిన మాజీ ఏపీ టూరిజం సభ్యులు షాకీర్,16 వార్డు సభ్యులు అభిద్ లు యాచకున్ని చేరదీసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాలోకి వెళ్ళితే యాచకుడిని రక్షించండి తెలిసో తెలియకో తన చేతికి గాయమైంది. గాయమైన చేతిపై ఈగలు ముసిరి కదల్లేని ధీన స్థితిలో యాచకుడు కొట్టుమిట్టాడుతున్నాడు. ఈ దృశ్యం పీలేరు పట్టణం తిరుపతి మార్గంలోని ఎంఆర్ఎఫ్ షోరూమ్ వద్ద పడివున్నాడు. మానవత్వాన్ని కాపాడే దయామయుడు ఈ యాచకుడిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి రక్షించాల్సిన అవుసరం వుంది.అని సోషల్ మీడియాలో వైరల్ అయింది. దింతో చలించిపోయినా షాకీర్, అభిద్ లు ఆ యాచకున్ని చేరదీసి, ఆసుపత్రిలో చికిత్స చేయించి,తమ మానవత్వన్ని చాటుకున్నారు. దింతో పీలేరు ప్రజలు, ప్రముఖులు, షాకీర్, అభిద్ లకు ప్రశంసలు చేశారు.

ఏనుగుల దాడిలో మృతి చెందిన

బాధిత కుటుంబానికి డిఎఫ్ఓ చెక్కు పంపిణి

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండలం, బంధర్ల వాండ్ల పల్లి లో ఇటీవల ఏనుగుల దాడిలో మృతి చెందిన రైతు .చిన్న రాజారెడ్డి సతీమణి సుజాత కి, డిఎఫ్ఓ అన్నమయ్య జిల్లా వారి ఆదేశాల మేరకు ప్రభుత్వం తరపున ఐదు లక్షల చెక్కు వారికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్ర మంలో రైతు రామమోహన్ రెడ్డి కలికిరి ఎఫ్ బిఓ జీ. గిరినాథ్, ఏబిఓ జ్యోతి పాల్గొన్నారు.

రోడ్డుపై వాహనాలు నిలిపితే చర్యలు :సిఐ

విశాలాంధ్ర-బద్వేల్ : సోమవారం సాయంత్రం అర్బన్ సిఐ రాజగోపాల్ తమ పోలీస్ సిబ్బందితో కలిసి పట్టణంలో పలు ప్రధాన రహదారులలో వాహనాల తనిఖీ నిర్వహించి నడిరోడ్డుపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడిన వాహనదారులకు జరిమానా విధించారు, వాహనదారులు పోలీస్ చట్టాలను అనుసరించి రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడవద్దన్నారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ వాహనాలు సంబంధించిన రికార్డులు ఎప్పుడు కప్పుడు సరిచేసుకుంటూ వాహనాలు నడపాలని అనంతరం వాహనదారులకు పలు రకాల సలహాలు సూచనలు ఇచ్చారు.

30న శివ పార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక శ్రీ అగస్త్యేశ్వర ఆలయంలో 30వ తేదిన బుధవారం నాడు మాస శివరాత్రి కనుక ఉదయం 6గంటలకు రుద్రహోమం, సాయంత్రం 5గంటలకు శివపార్వతుల కళ్యాణం జరుగుతుందని ఆలయ ఈఓ కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డిలు ఒక ప్రకటనలో తెలిపారు. శివ పార్వతుల కళ్యాణంనకు ఆసక్తి ఉన్న భక్తులు ఈ హోమములు చేయించుకొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొందాలని అన్నారు. అదేవిధంగా హోమలు చేయించుకోవాలి అనుకున్న వారు ముందుగా ఆలయ కార్యాలయంలో రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు.

ఎల్ఐసి పాలసీలపై జీఎస్టీ ని తగ్గించాలి

విశాలాంధ్ర - పులివెందుల: ఎల్ఐసి పాలసీలపై జిఎస్టీని తగ్గించాలని ఏజెంట్లు డిమాండ్ చేశారు. పులివెందుల పట్టణ పరిధిలోని ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం ఎదుట సోమవారం వారు జీఎస్టీని వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ ని అమాంతం పెంచడం వల్ల పాలసీదారులు ఇక్కట్లకు గురవుతున్నారు అన్నారు. న్యాయసమ్మతమైన తమ డిమాండ్లు నెరవేరవరకు పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

కోనేటి నరసింహా రెడ్డి మృతి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణంలోని అన్వర్ ధియోటర్ మాజీ యజమాని కోనేటి నరసింహా రెడ్డి సోమవారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆయన మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

విద్యుత్ చార్జీల పెంపుతో పేదలపై పెనుభారం

ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను తప్పిన చంద్రబాబు : రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తాము అధికారంలోకి వస్తే 5సంవత్సరాలు విద్యుత్ చార్జీలు పెంచమని ఎన్నికల ముందు ఇచ్చిన మాటను తుంగలో తొక్కి అధికారంలోకి వచ్చిన 5నెలలకే పేదలపై విద్యుత్ చార్జీల మోతను మోపారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి విమర్శించారు. పోరెడ్డి నరసింహారెడ్డి స్వగృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ అంటూ ఏడాదికి 3సిలిండర్లు ఇస్తానని గ్యాస్‌పై నెలకు 200ఇస్తూ విద్యుత్‌పై 400పేదల నుండి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలలో ఇచ్చిన సూపర్ 6పథకాలు అమలు చేయడంలో ఈ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. ప్రజలు 164సీట్లు ఇచ్చి బాబుకు షాక్ ఇస్తే, విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలకు షాక్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచడం, విద్యుత్ చార్జీలు, చేనేత, అమ్మఒడి ఇతర సంక్షేమ పథకాలు గాలికి వదిలేశారన్నారు. 2014 నుండి 2019 వరకు బాబు పాలనలో దాదాపు 57కోట్లు విద్యుత్ కోసం అప్పు చేశారని, జగన్ హయాంలో రూ.36కోట్లు అప్పు చేశారని ఈ వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలన్నారు. కరోణ సమయంలో జగన్ విద్యుత్ చార్జీలు పెంచలేదని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మద్యం ఏరులై పారుతోందని, బెల్టు షాపులు అధికమయ్యాయని దీని మూలంగా అనారోగ్యాన్ని కోరి తెచ్చుకున్నట్లు ఉందన్నారు. విద్యుత్ చార్జీలు తగ్గించే విశయంలో వైసీపీ చేస్తున్న ఆందోళన కార్యక్రమాలకు ప్రజల మద్దతు కావాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ బి.లక్ష్మిదేవి, కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పోసా భాస్కర్, ఆంజనేయులు, పంగా సురేష్, మాజీ టౌన్ బ్యాంక్ అధ్యక్షులు వెల్లాల కుమార్‌రెడ్డి, జాకీర్, కబీర్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర -పులివెందుల: స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ శిబిరాన్ని ఎస్పీ మురళి నాయక్ ప్రారంభించారు. సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూరక్తదానం చేయడం వల్ల ఇతరులను ప్రాణాపాయం నుంచి కాపాడే అవకాశం ఉందన్నారు. రక్తనిల్వలు పుష్కలంగా ఉంటే ఎన్నో ఆపదలను ఎదుర్కోవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ రక్త దానం చేయడం కోసం ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సిఐ జీవన్ గంగానాథ్ బాబు, ట్రాఫిక్ సిఐ హాజీ వల్లి, వేంపల్లి సీఐ సురేష్ ,ఎస్ఐ నారాయణ, రక్తనిధి వైద్యులు డాక్టర్ భార్గవ్,డాక్టర్ నాహిద్, డాక్టర్ రాజేశ్వరి, స్టాఫ్ నర్స్ అన్నమ్మల్, ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ రఫీ,స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకుపచ్చ రంగు విశిష్టతను తెలిపిన శ్రీయా రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని గీతాంజలి స్కూల్ నందు చిన్నారులకు ఆకుపచ్చ రంగు విశిష్టత గురించి చైర్మెన్ శ్రీయారెడ్డి వివరించారు. సోమవారం నాడు గీతాంజలి స్కూల్ నందు గ్రీన్ కలర్ డే యాక్టివిటీని నిర్వహించారు. ఆక్కుపచ్చ రంగులో ఉండే కూరగాయలు, పండ్లను, వస్తువులను చిన్నారులకు పరిచయం చేయడం ఆకుపచ్చ రంగులో ఉండే కూరగాయలు, పండ్లు ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయని పాటలు మరియు పద్యముల ద్వారా, డ్యాన్స్ ద్వారా చిన్నారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు వివిధ పండ్లు, కూరగాయలు డ్రస్సులను ధరించి వాటి గొప్పతనాన్ని తెలియజేశారు.

సభ్యత్వ నమోదును పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంను ప్రొద్దుటూరు పట్టణంలో రెండవ రోజు మాజీ ఎమ్మెల్సీ డా.బచ్చల పుల్లయ్య పరిశీలించారు. పార్టీ సభ్యత్వం తీసుకోవడం పట్ల పలు ఉపయోగాలున్నాయని తెలిపారు. 100రూపాయలతో పార్టీ సభ్యత్వం తీసుకుంటే వారికి రూ.5లక్షల ప్రమాద భీమా వర్తిస్తుందని, కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్లు ఆసం రఘురామిరెడ్డి, వీఎస్ ముక్తియార్, నాయకులు ఖలీల్, నల్లబోతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుపై దృష్టి సారించండి

విశాలాంధ్ర- అట్లూరు: రాష్ట్రంలోనే బద్వేల్ నియోజకవర్గం ప్రథమ స్థాయిలో ఉండేలా ప్రతి గ్రామంలోనూ సభ్యత్వలు నమోదు చేయాలి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు. సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో నీ తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజలు,అభిమానులు పండుగలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల అనుసారం నియోజకవర్గంలోని, ప్రతి కార్యకర్త, ప్రతి మండల నాయకులు, ఆయా గ్రామ నాయకులు, బూత్ ఇన్చార్జిలు,సర్పంచ్‌లు, తెలుగుదేశం పార్టీ అభిమానులు ప్రతిష్టాత్మ కంగా తీసుకుని ఎక్కువమంది సభ్యత్వ నమోదు చేయించాలని సూర్యనారాయణ రెడ్డి తెలిపారు.

సభ్యత్వ నమోదులో రాష్టంలో

రైల్వేకోడూరు ప్రథమ స్థానంలో నిలవాలి :టిడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో రైల్వేకోడూరు ప్రథమ స్థానంలో నిలవాలని అందుకు తగ్గట్టుగా కార్యకర్తలు నాయకులు మహిళలు తమ వంతు కృషి చేయాలని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి, సతీమణి ముక్కా వరలక్ష్మి, తనయులు విశాల్ రెడ్డి, సాయి వికాస్ రెడ్డి పిలుపునిచ్చారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకున్న వారికి మంచి ఉందన్నారు.100 రూపాయలు సభ్యత్వంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తెలగుదేశం కుటుంబ సభ్యుల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్ని విధాలా సుధీర్ఘంగా అందరితో చర్చించి 2 లక్షలు రూపాయలు ఉన్న భీమా ను 5 లక్షల రూపాయల వరకు పెంచి మన పాలిట దేవుడయ్యారని పేర్కొన్నారు. రాష్టంలోని యువతి యువకులు ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు ద్వారా లబ్దిపొందాలని కోరారు. టిడిపి సభ్యత్వం ప్రతి ఒక్కరి ఆత్మగౌరవానికి సంకేతం అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జరుగుతున్న రాష్ట్ర అబివృద్దిని చూసి యువకులు సభ్యత్వం తీసుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారన్నారన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు.

నవంబర్ 29న మదనపల్లె టౌన్ బ్యాంక్ ఎన్నికలు

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఎన్నికలను నవంబర్ 29న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి, అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్ దుర్గమ్మ, సీఈఓ పివి ప్రసాద్ లు వెల్లడించారు. సోమవారం స్థానిక సిటిఎం రోడ్ లోని కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిస్టెంట్ రిజిస్ట్రార్ దుర్గమ్మ, సిఈఓ ప్రసాద్ లు మాట్లాడుతూ మూడు బ్రాంచ్ ల్లోనూ 3401 మంది సభ్యులు ఉన్నారని, వీరందరికీ ప్రస్తుతం ఓటు హక్కు ఉందన్నారు. నవంబర్ 11న ముఖ్య కార్యదర్శిచే ఎన్నికల జాబితా ప్రచురించడం జరుగుతుందని, 22వ తేదీ నామినేషన్ వేసుకోవచ్చునన్నారు. 23వ తేదీ పరిశీలన, 24న ఉపసంహరణకు అవకాశం కల్పిస్తారు. ఎన్నికలు అనివార్యమైతే 29వ తేదీ ఎన్నికల నిర్వహించి, అదే రోజున లెక్కింపు చేయడం జరుగుతుందన్నారు. కావున మెంబర్లు ఈ ఎన్నికలకు సహకరించాలని వారు కోరారు.

దీపావళి పండుగను జాగ్రత్తగా జరుపుకుందాం

-డాక్టర్ మొహమ్మద్ వసీమ్

విశాలాంధ్ర- పీలేరు : దీపావళి పండుగను జాగ్రత్తగా జరుపుకుందామని ఎస్ పిఎస్ ఆసుపత్రి అధినేత డాక్టర్ మొహమ్మద్ వసీమ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు దీపావళి రోజు.. టపాసుల మోత లేకపోతే పండగ చేసుకున్నట్లు ఉండదు. ఐతే, ఈ టపాసుల శబ్దాలు, పొగ కారణంగా పర్యావరణం, మన ఆరోగ్యంపై ఎన్నో దుష్ప్రభావాలు ఉంటాయి. మనం ఎన్నో వేలు ఖర్చు చేసి మోత మోగించే.. క్రాకర్స్ కారణంగా గాలిలో దుమ్ము, కాలుష్య కారకాల సాంద్రత పెరుగుతుందని నిపుణులు అంటున్నారు. దీపావళి కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి, సీనియర్ వైద్యులు, ప్రముఖ సర్జన్ కలికిరి కి చెందిన డాక్టర్ మొహమ్మద్ వసీమ్ కొన్ని సూచనలు చేశారు.అల్యూమినియం, ఆర్సెనిక్ సల్ఫైడ్ కారణంగా క్రాకర్స్ రంగుల మెరుపులను ఉత్పత్తి చేస్తాయి. అయితే, వీటి కారణంగా ఇరిటేషన్ వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పిల్లలు కెమికల్స్‌కు ఎఫెక్ట్ అయినప్పుడు.. చర్మంపై దద్దుర్లు వచ్చే అవకాశం ఉంది. కొన్ని సార్లు కళ్లు మండటం, గొంతు నొప్పి వంటి సమస్యలు వస్తాయి.మీ చర్మంపై దద్దుర్లు రాకుండా ఉండాలంటే.. కాటన్ వస్త్రాలు ధరించండి. మీ చర్మంపై దద్దుర్లు కనిపిస్తే నీటితో శుభ్రం చేసి, దానిపై కాలమైన లోషన్ రాయండి. దీని తర్వాత కూడా, చర్మంపై చికాకు తగ్గకపోతే, సిట్రిజిన్ తీసుకోండి.ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలలో శబ్దం, వాయు కాలుష్యం కారణంగా తలనొప్పి,తల తిరగడం వంటివి సమస్యలు ఎదురవుతాయి. నీరు ఎక్కువగా తాగండి. నిమ్మరసం కలిపిన నీళ్లు, కొబ్బరి నీళ్లు, సూప్, జ్యూస్‌లు తీసుకుంటే మంచిది. వాంతులు, తలనొప్పి, తలతిరగడం వంటి సమస్యలు ఉంటే డాక్టర్ దగ్గరకు వెళ్లండి.కొన్ని సార్లు పటాసులు కాల్చేప్పుడు గాయాలు అవుతూ ఉంటాయి. చర్మంపై బొబ్బలు లేనట్లయితే, కాలిన ప్రాంతం 4-5 సెం.మీ కంటే తక్కువ ఉంటే ఇంట్లోనే చికిత్స చేసుకోవచ్చు. ముఖంపై గాయాలు అయితే.. డాక్టర్‌ని కలవండి. కాలిన భాగాన్ని 15-20 నిమిషాల పాటు నీటి కింద ఉంచండి, ఇలా చేయడం వల్ల మంట తగ్గుతుంది. ఐస్ ఉపయోగించవద్దు, ఇది చర్మాన్ని దెబ్బతీస్తుంది. బర్నోల్, టూత్‌పేస్ట్‌ను పూయవద్దు అవి చర్మం శ్వాస తీసుకోకుండా నిరోధిస్తాయి. వీటికి బదులుగా యాంటీబయాటిక్స్ వాడండి. ఆ తర్వాత గ్లాస్ క్లాత్‌తో డ్రెస్ చేయండి.కాలిన ప్రాంతాన్ని చల్లటి నీటిలో పెట్టండి. లేకపోతే.. నీటిలో ముంచిన క్లాత్‌ను వేయండి.బొబ్బలు వస్తే.. నగలు, దుస్తులు తొలగించండి.ఏదైనా ఫైర్ యాక్సిడెంట్ అయితే.. వ్యక్తిని వెంటనే దుప్పటితో కప్పండి.ముఖం, ఛాతీ మీద కాలితే.. వెంటనే హాస్పటల్‌కు వెళ్లండి.కాలిన గాయంపై అధిక నీటి ఒత్తిడి పెట్టవద్దు. కాలిన ప్రదేశంలో అంటుకున్న వస్త్రాన్ని తీసివేయవద్దు ప్రభావిత ప్రాంతంలో వెన్న లేపనం, నూనె రాయవద్దు పొడవాటి, వదులుగా ఉండే దుస్తులను వేసుకోవద్దు, వీటి కారణంగా త్వరగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.చెట్లు, వైర్లు వంటి ఏదైనా ఓవర్ హెడ్ అడ్డంకులు ఉన్నట్లయితే రాకెట్ల కాల్చవద్దుపేలని క్రాకర్స్ దగ్గరకు వెళ్లి పరీక్షించవద్దు. రోడ్లపై క్రాకర్స్ పేల్చవద్దు.క్రాకర్‌ని వెలిగించేప్పుడు.. మీ ముఖాన్ని దానికి దూరంగా ఉంచండి.చిన్న పిల్లలకు క్రాకర్స్ ఇవ్వవద్దు.రద్దీగా ఉండే ప్రదేశాలలో, ఇరుకైన దారులు, ఇంటి లోపల క్రాకర్లను కాల్చవద్దు అని డాక్టర్ మొహమ్మద్ వసీమ్ తెలిపారు.

లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల సంక్షేమాన్ని పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-పీలేరు: ఎల్ఐసి ఏజెంట్ల సంక్షే మాన్ని పునర్నించాలని ఎల్ఐసి ఏజెంట్లు స్థానిక ఎల్ఐసి కార్యాలయం నందు ధర్నాను నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఐసి యాజమాన్యం పాలసీదారులకు బోనస్ పెంచాలని అలాగే పాలసీలపై జిఎస్టి రద్దు చేయాలని ఎల్ఐసి ఏజెంట్ల సంక్షేమాన్ని పునర్నించాలని కోరారు లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉంటాయని వారు వ్యక్తపరిచారు.

నేడు కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: నేడు ఉదయం 10:30గంటలకు పురపాలక సంఘం కార్యాలయంలో అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ మల్లికార్జున, మున్సిపల్ చైర్మెన్ బీమునిపల్లె లక్ష్మీదేవిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు తప్పకుండా హాజరు కావాలని తెలిపారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో భాగరాపేట దళితవాడ

దళితులు కట్టే పన్నులు కావాలి-కానీ మౌలిక సౌకర్యాలు కల్పించరా! సిపిఐ సూటి ప్రశ్న
రెండు నెలలుగా మంచినీళ్లు లేవని లబోదిబో మంటున్న భాకరాపేట దళితులు

విశాలాంధ్ర- బద్వేల్ : బద్వేల్ పట్టణంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన వార్డుల పర్యటన సోమవారం భాకరాపేట దళిత వాడలో ప్రారంభమైంది ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ మాట్లాడుతూ బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని భాకరాపేట దళిత ప్రజలకు గత రెండు నెలలుగా మంచినీళ్లు సరఫరా కావడం లేదని దీని కారణంగా అక్కడ ఉన్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఒకవైపు మున్సిపాలిటీ వాళ్లు వేసే ఇంటి పన్ను కులాయి పన్ను కడుతున్నప్పటికీ మాకు మౌలిక సౌకర్యాలు కల్పించడంలో పాలకవర్గం నిర్లక్ష్యం చేస్తున్నదని మా ఓట్లతో అందలమెక్కిన నాయకులు అమలు పట్టించుకోవడంలేదని కనీసం నీళ్లు అడుగుతే కూడా ఇచ్చిన పాపాన పోలేదని వారు సిపిఐ బృందం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకుపోగా ఆయన స్పందించి సంబంధిత డీఈకి పరిష్కారం చేయాలని ఆదేశించారని సోమవారం లోపు సమస్య పరిష్కారం కాకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దులపల్లె బాలు, ఏరియా కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ, పివి రమణ పట్టణ నాయకులు మునిరత్నం, రవణ,వెంకటేశు నాగరాజు, మధు ఓబులపతి సలోమి, కుమారి ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు నవీన్ రాయల్, మల్లేష్ పాల్గొన్నారు.

సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు

సాయి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరిగిన సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు రైల్వేకోడూరు శ్రీసాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు పి జస్వంత్,ఎన్ కళ్యాణ్ ఎంపిక య్యారని ప్రిన్సిపాల్ ముత్యాల పెంచలయ్య, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డి పుల్లరావు సోమవారం పాత్రికేయులకు తెలిపారు.సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు, అధ్యాపకులు,తోటి విద్యార్థులు అభినందించారు.

చెకుముకి టెస్ట్‌లో విజేత జోసెఫ్ పాఠశాల

విశాలాంధ్ర-నందలూరు: అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక డైట్ కాలేజీ సభాభవన్ లో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ సర్చ్ పరీక్షల్లో ప్రైవేటు స్కూల్స్ విభాగం లో నందలూరు మండలానికి చెందిన సెయింట్ జోసెఫ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ భూమన శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు హుమేరా తస్నీం, పేరీం దేవి, రితేష్ కుమార్ లు జిల్లాస్థాయిలో నందలూరు మండలానికి వన్నె తెచ్చారని తెలిపారు. ఇందుకు కృషి చేసిన జన విజ్ఞాన వేదిక నాయకులు షేక్ రౌఫ్ బాష, తమ పాఠశాల ఉపాధ్యాయులు శౌరి,రాజేష్, సేవలను కొనియాడారు.

పద్మావతి నగర్‌లో ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర- పీలేరు : అవగాహన లోపముతో ఎవరూ కూడా అంటూ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు మేలైన మెళకువలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, పిహెచ్‌సి, తలుపుల ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి ప్రజలకు సూచించారు.సోమవారం డా:రమేష్ రెడ్డి వారిచే పీలేరు పట్టణ పద్మావతినగర్ లో వారి ఆరోగ్య బృందం తో కలిసి వైద్య సిబిరముతో పాటు ఆరోగ్య విద్య కార్యక్రమాలు మరియు నిల్వ నీటిలో లార్వా నాశని అబేటీ మందులు ఆశా కార్యకర్తలచే పిచ్చికారి చేయు కార్యక్రమాలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నౌషాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య యం పి. హెచ్ఇఓ శ్రీనివాసులు, రత్నం,శివ,ఏ యన్ యం విజయకుమారి,రత్నం,శివ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయసాయిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి కృష్ణ

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: అక్కయపల్లి లోని ఆయన సొంత కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ వైసీపీ రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి నెల్లూరులో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయినప్పటి నుంచి మతిభ్రమించి జగన్మోహన్ రెడ్డి మెప్పుకోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం మతిభ్రమించింది అనడానికి నిదర్శనం. వైయస్ జగన్మోహన్ రెడ్డి షర్మిల మధ్య ఆస్తి గొడవలు రోడ్డున పడటంతో వైయస్ షర్మిల వ్యాఖ్యలను ప్రజలు నమ్ముతున్నా అక్రమ ఆస్తులు ఎక్కడ బయటపడతాయి అన్న ఉద్దేశంతో విజయసాయిరెడ్డి తప్పులు కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పైన తప్పుడు ఆరోపణలు చేస్తూ, వైయస్ రాజశేఖర్ రెడ్డి చనిపోవడానికి కారణం ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనడం ఎంతవరకు సబబు. ఇదే వాస్తవం అయితే గత ఐదు సంవత్సరాలు ముఖ్య మంత్రిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులుగా ఉన్న విజయ సాయిరెడ్డి ఎందుకు విచారణ జరిపి రాజశేఖర్ రెడ్డి మరణానికి కారణమైన వారి పైన చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదు. ఆరోజు రిలయన్స్ అధినేత వైఎస్ మరణాన్నికి కారణమని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రిలయన్స్ ఆస్తులు ధ్వంసం చేసిన మాట వాస్తవం కాదా. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత అదే రిలయన్స్ సంస్థకు చెందిన వ్యక్తికి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చిన మాట వాస్తవం కాదా. ఇప్పుడు కేవలం తల్లికి చెల్లికి చేసిన మోసం ఎక్కడ బయట పడుతుందనో, ఆస్తులలో ఎక్కడ ఇవ్వాల్సి వస్తుందనో, జగన్మోహన్ రెడ్డి సైకో ఇజం ఎక్కడ రాష్ట్ర ప్రజలకు తెలుస్తుందనో ఈ వ్యవహారం అంతా పక్కదారి పట్టించడానికి విజయసాయిరెడ్డి నేరా రోపణలు చేస్తున్నాడు. ముఖ్యమంత్రి పైన చేసిన నేరారోపణలపై పోలీసులు సుమోటోగా తీసుకొని విజయసాయి రెడ్డి విచారించి, కేసు నమోదు చేసి చట్టప్రకారమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసంపేట శివ, పుట్టబోయిన శ్రీనివాసులు, విశ్వనాథ్,అనిల్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే షాజహాన్ భాషకు ఘన సన్మానం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె నియోజకవర్గ క్రైస్తవ పాస్టర్ల అసోసియేషన్ చే మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాషను ఘనంగా సత్కరించారు. సోమవారం సిఎస్ఐ కమ్యూనిటీ హాల్ నందు జరిగిన కార్యక్రమంలో క్రైస్తవ పాస్టర్ల అసోసియేషన్ తరపున ఎమ్మెల్యే షాజహాన్ భాషను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ పాస్టర్లకు సంఘ సభ్యులకు ప్రభుత్వ తరపున అందించే పథకాలను అర్హులందరికీ అందించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి, నిమ్మనపల్లి, గ్రామసముద్రం మండలాల నుండి క్రైస్తవ ప్రతినిధులు మరియు పాస్టర్లు పాల్గొన్నారు. ఇండిపెండెంట్ పాస్టర్స్ అసోసియేషన్ తరపున మాస్టర్ జాన్ బాబు, పాస్టర్ దేవిడ్ రాజు,సిఎస్ఐ చర్చ్ సెక్రటరీ భక్తవత్సలం, జలద ప్రసాదరావు, పాస్టర్ సుధాకర్, పాస్టర్ జై కుమార్, మాస్టర్ విజయ్ కుమార్, పాస్టర్ శామ్యూల్, పాస్టర్ దినకరన్, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి: ఎస్పీ

విశాలాంధ్ర-కడప : "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్. ఆధ్వర్యంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి జిల్లా ఎస్పీ గారు నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధు లు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వ రమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరి స్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., తెలిపారు.

వైఎస్ షర్మిలకు వెంటనే భద్రత పెంచాలి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : గడచిన కొన్ని రోజుల్లో, అటు సొంత అన్న చేతిలో అవమానాలకు గురై, మీడియా ముఖంగా తన ఆవేదన వ్యక్తం చేస్తుంటే, ఓర్వలేని వైసీపీ నీలి బ్యాచ్ షర్మిల పట్ల సోషల్ మీడియాలో అసభ్య రాతలే కాదు, దారుణమైన హెచ్చరికలు కూడా చేస్తున్నారు. ఈ సందర్భం గా కాంగ్రెస్ నేతల్లో / రాజన్న అభిమానుల్లో షర్మిల భద్రత పట్ల తీవ్రమైన ఆందోళన నెలకొంది. అందుకే మేము ప్రభుత్వానికి ఆమె భద్రత మరింత పెంచమని విజ్ఞప్తి చేస్తున్నాము అని మధు రెడ్డి తెలిపారు. షర్మిల జోలికి వచ్చిన, ఆమె గురించి కానీ, విజయమ్మ గురించి కానీ ఎక్కువతక్కువ మాట్లాడినా, సోషల్ మీడియాలో బరితెగించి రాతలు రాస్తుంటే చూస్తూ ఊరుకోమని మధు హెచ్చరించారు. సోషల్ మీడియాలో అసభ్యపదాలు వాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అయన పోలీసులను కోరారు..

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర-రామాపురం : వృద్ధాశ్రమం లో ఉన్న వృద్ధు లకు అన్నదా నం చేయడం సంతోషదాయ కంగా ఉందని గడ్డం ప్రతాప్ రెడ్డి అన్నారు మండలంలో ని బండపల్లి పంచాయతీ లో ఉన్న ప్రేమాలయంలో వృద్ధాశ్ర మంలోని వృద్ధులకు గాలివీడు మండలం పూలు కుంట పంచాయతీ బోడి రెడ్డి గారి పల్లి చెందిన గడ్డం ప్రతాప్ రెడ్డి ఆర్థిక సాయంతో లయన్స్ క్లబ్ రాయచోటి ఆధ్వర్యంలో అన్నదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అన్నదానం చేసిన ప్రతాపరెడ్డి మాట్లాడుతూ వృద్ధాప్యంలోని వారికి అన్నదానం చేస్తే తన కుటుంబిని దేవుడు క్షేమంగా చూస్తాడని అన్నారు స్తోమత ఉన్న వారు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అనాథ ఆశ్రమం లోని పిల్లలకు అన్నదానం చేయడానికి ముందు రావాలన్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు చేసేందుకు లయన్స్ క్లబ్ వారు దోహదపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ మహబూబ్బాష రాయచోటి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు శివారెడ్డి ప్రతాప్ రెడ్డి కుటుంబ సభ్యులు ప్రేమాలయ సిబ్బంది పాల్గొన్నారు

అన్నమాచార్య యూనివర్సిటీలో
వ్యవసాయ కళాశాల ప్రారంభం

విశాలాంధ్ర -రాజంపేట: అన్నమాచార్య యూనివర్సిటీలో యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి సోమవారం వ్యవసాయ కళాశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అగ్రికల్చర్ మొదటం సంవత్సరం చేరబోయే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన స్థూల దేశీయోత్పత్తికి వ్యవసాయం ప్రధాన సహకారాలలో ఒకటని, మన దేశం యొక్క మొత్తం ఎగుమతి ఆదాయానికి 70 శాతం దోహదం చేస్తుందన్నారు. ప్రపంచంలోని అనేక ఇతర ఆర్థిక వ్యవస్థలకు వ్యవసాయం ఆధారమని, మనదేశం వ్యవసాయాధారిత దేశమన్నారు. రైతులు మనకు అన్నం పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ మన దేశంలో నానాటికీ పెరుగుతున్న జనాభాకు అవసరమైన ఆహార అవసరాలను తీర్చడానికి పని చేసే రైతులకు కనీస సౌకర్యాలు మరియు వనరులు లేవని వారు పేర్కొన్నారు. మన దేశంలోని చాలా మంది రైతులు మెరుగైన పంటల కోసం సేంద్రీయ వ్యవసాయం యొక్క ఆధునిక పద్ధతులను అభ్యసిస్తున్నారన్నారు. సేంద్రీయ వ్యవసాయంలో సహజ వనరులపై ఎక్కువ ఆధారపడటం. సేంద్రీయ వ్యవసాయంలో స్థిరమైన వ్యవసాయ పద్ధతులు పాటించడం వలన పర్యావరణాన్ని క్షీణత నుండి కాపాడవచ్చన్నారు. రైతులు జనాభాకు ఆహారం అందించడం ద్వారా వారు జీవనోపాధి పొందుతున్నా రన్నారు. సుస్థిర వ్యవసాయం కోసం ఆధునిక వనరులు లేదా ఇన్‌పుట్‌లు వారి మారుమూల ప్రాంతం కారణంగా ఇప్పటికీ వారికి అందుబాటులో లేవని, రైతులు చాలా మంది తమ కుటుంబాల ఆహార అవసరాలను తీర్చడానికి కష్టపడుతున్నారన్నారు. రైతులకు వారి పని నాణ్యతను మెరుగుపరచడానికి కొత్త ఇన్‌పుట్‌లను తీసుకురావడానికి మా వ్యవసాయదారులు మరియు పరిశోధనా సహచరులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రాబోయే సంవత్సరాల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు వ్యవసాయంలో ఉన్నత చదువులు మరియు పరిశోధనలను అభ్యసించాలని, తద్వారా మన రైతులకు మెరుగైన వ్యవసాయ దిగుబడి మరియు జీవన ప్రమాణాలకు భరోసా ఉంటుందని వారు తెలియజేశారు. రైతులు పండించే పంటలు అనేక ఇతర పరిశ్రమలకు ముడి పదార్థాలుగా

పనిచేస్తాయన్నారు. నిజానికి మన దేశ జిడిపికి వ్యవసాయ రంగం 70 శాతం సహకరిస్తోంది. భారతదేశం ఉష్ణమండల వాతావరణం, వైవిధ్య భరితమైన స్థలాకృతి మరియు దాని చుట్టూ ఉన్న నీటి వనరులను కలిగి ఉన్నందున, వాతావరణ పరిస్థితులు మంచి సంఖ్యలో పంటలను పండించ డానికి అనుకూలంగా ఉంటాయి. భారతదేశం వరి, గోధుమలు, కాఫీ, పప్పులు, సుగంధ ద్రవ్యాలు మొదలైన పంటల ప్రధాన ఉత్పత్తిదారుగా ఉంది. భారతదేశంలోని కొన్ని ప్రాంతాలు ఆహార పంటలను పండించడానికి అనుకూలంగా ఉంటాయని, మరికొన్ని వాణిజ్య పంటలకు అనుకూలంగా ఉంటాయన్నారు. అనంతరం వ్యవసాయ కళాశాల డీన్ డి లోకనాథరెడ్డి మాట్లాడుతూ ఒక పంటను పండించడానికి ప్రధాన అవసరాలు వాంఛనీయ ఉష్ణోగ్రత, తగిన నేల నాణ్యత మరియు సరైన నీటిపారుదల అవసరమని, ప్రస్తుతం వ్యవసాయం కోసం వర్షాలపై ఆధారపడటాన్ని తగ్గించే అనేక అధునాతన నీటిపారుదల పద్ధతులు ఉన్నాయన్నారు. రైతులు పంట నాణ్యతతో పాటు దిగుబడి మొత్తాన్ని పెంచడానికి సమర్థవంతమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలన్నారు. మన దేశంలోని రైతుల కోసం మన ప్రభుత్వం అనేక అభివృద్ధి పథకాలను అమలు చేసిందన్నారు. మన దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయంకు వెన్నెముక అని, ఇది మన దేశం యొక్క ప్రధాన సాంప్రదాయ వృత్తి అని కొనియాడారు. భారతదేశం ఖరీఫ్ మరియు రబీ పంటలను ఉత్పత్తి చేస్తుందని, భారతదేశంలో ఉత్పత్తి చేయబడిన ప్రధాన పంటలు వరి, గోధుమలు, మొక్కజొన్న, జనపనార, చెరకు, ఇతర తృణధాన్యాలు, పప్పులు, సుగంధ ద్రవ్యాలు, పత్తి, టీ, కాఫీ మొదలైన పంటలకు పేరుగాంచిందన్నారు. సేంద్రీయ వ్యవసాయం మరియు గ్రీన్‌హౌస్ వ్యవసాయం ఇప్పుడు భారతదేశంలోని అనేక ప్రాంతాలలో ఆచరించబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జునరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, అన్నమాచార్య యూనివర్సిటీలోని వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్స్, వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టండి : కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలో చెత్త నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తూ బ్లీచింగ్ పౌడర్ వేయాలని కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనో జ్ రెడ్డి అధికారులను సోమవారం మార్నింగ్ విసిట్‌లో భాగంగా రైతు బజార్, ఐటిఐ సర్కిల్, కాగితాల పెంట, నాగరాజుపేట బ్రిడ్జి ప్రాంతాలను శానిటేషన్, టౌన్ ప్లానింగ్ మరియు ఇంజినీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. రైతు బజార్ ప్రాంతంలో పరిశీలనలో భాగంగా, మెయిన్ గేట్ వద్ద చెత్త పాయింట్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు బ్లీచింగ్ చేయించేందుకు శానిటేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇకపై ఈ పాయింట్ శుభ్రతను నిరంతరం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మరుగుదొడ్లు ప్రతిరోజు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకుని, అక్కడికి వచ్చే ప్రజలకు దుర్వాసన రాకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు పార్కింగ్ సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకురావడంతో, రైతు బజార్ వెనక భాగంలో పార్కింగ్ ఏర్పాట్ల కోసం ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు ఐటిఐ సర్కిల్ వద్ద గాంధీ పార్క్ పరిశీలన సందర్భంగా, పార్క్ ఎల్లప్పుడు గ్రీనరీగా ఉంచేలా చర్యలు తీసు కోవాలని, అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన టీ స్టాల్‌లను వెం టనే తొలగించాలన్నారు. ఉద యం రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారి స్వీపింగ్ పూర్తిచేయాలని శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. కాగితాల పెంటలో ప్రజల ఫిర్యాదుల మేరకు రోడ్డు వెడల్పు చర్యలు తీసుకుని, ఎంక్రోచ్‌మెంట్ తొలగించేందుకు ప్లానింగ్ అధికారులకు తక్షణ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ విష యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తగు చర్యలు తీసుకో వాలని సూచించారు. నాగరాజుపేట బ్రిడ్జ్ పరిశీలనలో ప్రతి బ్రిడ్జి వద్ద చెత్త వేయకుండా పర్యవేక్షణ చర్యలు తీసు కోవాలని, చెత్త వేస్తే జరిమానా విధించాలని శానిటేషన్, ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ , సంబంధిత కార్పొరేటర్లు, విభాగ అధికారులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర -సుండుపల్లె : ఆలయ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని స్థానికులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ తెలుగు యువత మండల అధ్యక్షుడు సురేష్ నాయుడు,టిడిపి నాయకులు మస్తాన్ బాబు,శివ మండల కేంద్రంలోని శివాలయంలో కళ్యాణ వేదిక ముందర 365 బండలు ఇచ్చి, ఏర్పాటు చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. సుమారు 50 వేల రూపాయలతో ముగ్గురు కలిసి ఆలయ అభివృద్ధికి కృషి చేసినట్లు పలువురు అభినందించారు. అలాగే సుమారు 500 మంది గోవింద అయ్యప్ప స్వామి మాలధారణ భక్తులతో పాటు స్థానికులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

కలెక్టర్‌ను కలిసిన డీఆర్ఓ, ఆర్డీఓ

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటి కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఐఏఎస్‌ని రాయచోటి నూతన డిఆర్ఓగా నియమితులైన కె.మధుసూదన్ రావు, ఆర్డీఓ ఏ.శ్రీనివాస్‌లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. అలాగే జేసీ ఆదర్శ్ రాజేంద్రన్‌ను కూడా వారు కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. నూతనంగా జిల్లాకు వచ్చిన డిఆర్ఓ, ఆర్డీఓలకు కలెక్టర్, జేసీ శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. అనంతరం డిఆర్ఓ తన ఛాంబర్‌లో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏఓ నాగభూషణం, వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది నూతన డిఆర్ఓకు ఘనంగా స్వాగతం పలికారు.